

• పోరు ఆపం

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆందోళన తీవ్రమవుతోంది. సమస్యల పరిష్కారం కోసం ఏపీజేఏసీ ఆధ్వర్యంలో మూడ్రోజులుగా పోరుబాట పట్టారు. కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన వీడబోమని నినాదాలు చేశారు.

- మచిలీపట్నం



నిర్మానుష్యంగా మారిన ధర్నాచౌక్ ప్రాంతం

ధర్నాచౌక్‌లో ఉద్రిక్తత

సీపీఎస్ ఉద్యోగుల 'ఛలో విజయవాడ'కు పోలీసుల అడ్డు

- రణరంగాన్ని తలపించిన ధర్నాచౌక్ ప్రాంతం
- ఉదయం నుంచి సీపీఎస్ ఉద్యోగుల గృహ నిర్బంధాలు
- తెల్లకాగితాలపై సంతకాలు తీసుకుని బెదిరింపులు
- అగ్రనేతలనూ అదుపులోకి తీసుకోవటంతో నిరసన నిలుపుదల

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం (ఏపీసీపీఎస్ఈఏ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'ఛలో విజయవాడ-ఓట్ ఫర్ ఓపీఎస్'కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం నగరంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ధర్నాచౌక్ వద్ద యుద్ధ వాతావరణం కనిపించింది. బంద్ వాతావరణాన్ని తలపించేలా ధర్నాచౌక్ ప్రాంతాన్ని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. వాహనాలే కాదు.. పాదచారులను సైతం వెళ్లనివ్వలేదు. ఆందోళనకారులు వస్తే వెంటనే అరెస్టు చేసేందుకు బస్సులను సైతం సిద్ధం చేశారు. కాగా, ఉమ్మడి జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పోలీసుల ద్వారా నోటీసులు ఇప్పించటంతో పాటు ఇళ్లకు వెళ్లి విచారణ చేయడం, పోలీసు స్టేషన్లకు పిలిపించటం వంటి సంఘటనలతో సీపీఎస్ ఉద్యోగులు ఒకింత వెనక్కి తగ్గారు. ఆందోళన కార్యక్రమాన్ని నిలుపుదల చేశారు. నగరంలో ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసును చర్చల కోసమని పిలిచి అదుపులోకి తీసుకున్నారు. ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ చేయించారు. ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌తో పాటు సీనియర్ నేతలందరినీ అదుపులోకి తీసుకోవటంతో 'ఛలో విజయవాడ'ను నిలుపుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రశ్నిస్తే జైలుకే..!



వైసీపీ నేతల కక్ష సాధింపు చర్యలు పరాకాష్టకు చేరాయి. కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు తమకు అనుకూలంగా లేకపోయినా నేతలు తట్టుకోలేకపోతున్నారు. ప్రశ్నిస్తే ఉగ్రులైపోతున్నారు. దారికి తెచ్చుకునేందుకు ఎన్ని అడ్డదారులైనా తొక్కుతున్నారు. వినకపోతే బెదిరిస్తున్నారు. లెక్కచేయకపోతే అడ్డమైన కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారు. తమ తప్పులను ఎత్తిచూపాడని, టీడీపీకి అనుకూలంగా ఉంటున్నాడని కక్షతో బందరు మండలం చినకరగ్రహారం మాజీ సర్పంచ్ నడకుదిటి వెంకటేశ్వరరావుపై పాత కేసు తిరగదోడి శనివారం అరెస్టు చేయించడమే ఇందుకు నిదర్శనం.

వైసీపీ నేతల కక్షసాధింపు చర్యలు

- » అవినీతి, అక్రమాలను ఎత్తిచూపుతున్న వైసీపీ మాజీ సర్పంచ్ అరెస్ట్
- » 2022లో కేసును తిరగదోడి కోర్టుకు తరలింపు
- » అప్పట్లో వైసీపీ పెద్దలే అరెస్ట్‌ను ఆపారు..
- » టీడీపీకి అనుకూలంగా ఉన్నందుకు ఇప్పుడు అరెస్ట్

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : స్థానిక ఎమ్మెల్యే అనుచరులు రెండున్నరేళ్లుగా చేస్తున్న అక్రమాలపై వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ నడకుదిటి వెంకటేశ్వరరావు అధికారులకు చాలా కాలం నుంచి ఫిర్యాదులు చేస్తున్నాడు. దీంతోపాటు కరగ్రహారంలోని జగనన్న లేఅవుట్ కోసం సేకరించిన భూమి, బందరుపోర్టు నిర్మాణంలో భాగంగా రోడ్‌కంరైలు మార్గాల కోసం సేకరించిన భూమిలో అక్రమాలు జరిగాయనే అంశాలపై విమర్శలు చేస్తున్నాడు. రోడ్‌కంరైలు మార్గాలకు ఎంతభూమి సేకరించారు? ఎంతమంది రైతులకు భూమిపత్రాల ఆధారంగా పరిహారం చెల్లించారు? తదితర అంశాలపై సమాచారహక్కు చట్టం ద్వారా ఇటీవల వివరాలు కోరాడు. దీంతో ఆయనపై కక్షగట్టిన అధికార పార్టీ నాయకులు మూసివేసిన కేసును తెరిచి అరెస్ట్ చేయడం గమనించదగ్గ అంశం.

ఎంపీకీ, కొల్లుకూ అనుకూలంగా ఉన్నాడని..

మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని అనుచరులతో పొసగని నడకుదిటి వెంకటేశ్వరరావు రెండున్నరేళ్లుగా ఎంపీ బాలశౌరి వర్గంలో కొనసాగుతున్నాడు. ఎంపీ వర్గీయులతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. ఎంపీ బాలశౌరి వైసీపీని ఇటీవల వీడటంతో త్వరలో మాజీ సర్పంచ్ కూడా పార్టీ మారేందుకు సిద్ధమై జనసేన, టీడీపీకి అనుకూలంగా ఉంటున్నాడు. అప్పటి నుంచి నాని వర్గీయులు వెంకటేశ్వరరావుపై కక్షగట్టారు.

తప్పుడు కేసులతో ఇరికించే యత్నం..


2022లో చినకరగ్రహారంలోని తన గృహంలో అద్దెకు ఉంటున్న ఆరేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన వృద్ధుడు కొక్కిలిగడ్డ చినవీరాస్వామి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాలిక కుటుంబంతో వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేయించాడు. పోలీసుల విచారణ చేసి చినవీరాస్వామిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన కొద్దిరోజులకు చినవీరాస్వామి ఉరివేసుకుని చనిపోయాడు. అప్పట్లోనే ఎంపీ వర్గానికి అనుకూలంగా ఉంటున్న వెంకటేశ్వరరావుపై కక్ష సాధించేందుకు వేచిచూస్తున్న వైసీపీ నాయకులు మృతుని కుమారుడు నాంచారయ్యతో తాలూకా పోలీస్‌స్టేషన్‌లో 2022లోనే ఫిర్యాదు చేయించారు. వెంకటేశ్వరరావు వేధించిన కారణంగానే తన తండ్రి మరణించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పట్లో వెంకటేశ్వరరావును తమ దారిలోకి తెచ్చుకునేందుకే వైసీపీ నాయకులు ఈ కేసును పెట్టించారనే ప్రచారం కూడా జరిగింది. మత్స్యకారుల సామాజికవర్గంలో పట్టున్న వెంకటేశ్వరరావును అరెస్ట్ చేస్తే ఆ సామాజిక వర్గం నుంచి వ్యతిరేకత వస్తుందని, ఓటు బ్యాంకు దెబ్బతింటుందనే కారణంతో అప్పట్లో వైసీపీ పెద్దలు ఈ కేసును మూసివేయించారు.

14 రోజులు రిమాండ్

చినకరగ్రహారం మాజీ సర్పంచ్ నడకుదిటి వెంకటేశ్వరరావుపై 2022లో బందరు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో కోర్టు సూచనల మేరకే అతనిని శనివారం అరెస్ట్ చేశామని బందరు తాలూకా ఎస్ఐ చాణక్య తెలిపారు. నిందితుడికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్టు ఆయన చెప్పారు.

• ఎంపీ వర్గంలోకి వెళ్లడంతో..

తనపై అక్రమ కేసు పెట్టించడంతో విసిగిపోయిన వెంకటేశ్వరరావు మచిలీపట్నం ఎంపీ వర్గంలో చేరి పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాడు. తరచూ మచిలీపట్నంలో అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలను ఎండగడుతున్నాడు. ఎంపీ వైసీపీని వీడటంతో అప్పటి నుంచి వెంకటేశ్వరరావు టీడీపీ నాయకులతోనూ సంప్రదింపులు జరిపి త్వరలో టీడీపీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. దీంతో ఆయనపై కక్షపూరితంగా వ్యవహరించి పాతకేసును తిరగదోడి పోలీసులపై తీవ్రస్థాయిలో ఒత్తిడితెచ్చి శనివారం అరెస్ట్ చేయించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



2 XXC0567240 Name : LAKSHMI KAITEPALLI Husbands Name : RAVENDRA KAITEPALLI House Number : 6-228 Age : 45 Gender : Female Photo Available	973 XXC0171447 Name : MANI MACHAVARAPU Husbands Name : SASTRI House Number : 6-97 Age : 35 Gender : Female Photo Available
5 XXC0578098 Name : VINEEL BABU KOMMU Fathers Name : VEERA PRASAD KOMMU House Number : 1-124A Age : 29 Gender : Male Photo Available	976 DJN2043792 Name : Sarma MachaVaRapu Fathers Name : Nehru House Number : 6-97 Age : 41 Gender : Male Photo Available
8 XXC0631127 Name : SWATHI MOTUPALLI Husbands Name : CHANTI MOTUPALLI House Number : 2-55 Age : 30 Gender : Female Photo Available	979 XXC1080530 Name : RAMUDU KOMMU Fathers Name : BIKSHALU House Number : 6-99 Age : 58 Gender : Male Photo Available

చనిపోయినప్పటికీ జాబితాలో ప్రచురితమైన పేర్లు (బాక్సుల్లో)

చనిపోయినా.. బతికే ఉన్నారు!

ఐదేళ్ల క్రితం చనిపోయిన వారి పేర్లూ ఓటర్ల జాబితాలో ముద్రణ

ఎన్నోసార్లు అభ్యంతరం చెప్పినా పట్టించుకోని అధికారులు

మోపిదేవి, ఫిబ్రవరి 17 : చనిపోయి సంవత్సరాలు గడిచినా అభ్యంతరాలు రాతపూర్వకంగా తెలియజేసినా ఓటరు జాబితాలో మాత్రం పేర్లు యథావిధిగా కొనసాగుతున్నాయి. మోపిదేవి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఇటీవల నూతనంగా ప్రచురించిన ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు ఉన్నాయి. ఒక్కొక్క ఓటరు పేరు రెండు పర్యాయాలు ముద్రిస్తూనే ఉన్నారు. మోపిదేవి మండలంలోని 33 పోలింగ్ కేంద్రాల్లో 28,727 మందికి గానూ పురుషులు 14220, మహిళలు 14507 మంది ఓటర్లుగా ఉన్నారు. మోపిదేవి పంచాయతీ శివారు బోడగుంట గ్రామానికి చెందిన 112 బూత్‌లో మాచవరపు శర్మ, కొమ్ము లెనిన్, కొడాలి సుధీర్ చనిపోయి ఐదేళ్లవుతోంది. పలు పార్టీలకు చెందిన ప్రతినిధులు ఓటర్ల జాబితాను పరిశీలించి చనిపోయినట్టు ధ్రువీకరించి తొలగించాలని అభ్యంతరాలు తెలియజేశారు. ఇటీవల ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మాత్రం చనిపోయిన వారి పేర్లు ప్రచురితమయ్యాయి. యథావిధిగా వీరి పేర్లు కొనసాగుతుండటంతో ఓటర్ల జాబితాలపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

అద్దెల దరువు

విజయవాడ జోన్ ఆర్టీసీ పరిధిలో 168 అద్దె బస్సులకు టెండర్లు

- ☛ ఇప్పటికే 25 శాతానికి పెరిగిన అద్దె బస్సులు
- ☛ తాజాగా మళ్లీ టెండర్లకు ఆహ్వానం



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఆర్టీసీలో మళ్లీ అద్దె బస్సుల గోల మొదలైంది. అద్దె బస్సులు ఇప్పటికే 10 శాతం దాటి 25 శాతానికి చేరిపోయినా ఇంకా పెంచాలని అధికారులు భావిస్తున్నారు. విజయవాడ జోన్ పరిధిలో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 168 బస్సులకు టెండర్లను పిలిచారు. ఆర్టీసీకి భారీగా మార్జిన్ మిగిల్చే ఏసీ, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్‌కు సంబంధించి అద్దె బస్సులు ఎక్కువగా తీసుకునేందుకు నిర్ణయించారు. వీటితో పాటు అల్ట్రా పల్లెవెలుగు, పల్లె వెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లకు కూడా టెండర్లు పిలిచారు. ఎన్టీఆర్ జిల్లాకు 24 బస్సులు, కృష్ణాజిల్లాకు 15, గుంటూరు జిల్లాకు 54, పల్నాడు జిల్లాకు 36, బాపట్ల జిల్లాకు 13 బస్సులను అద్దె ప్రాతిపదికన తీసుకోనున్నారు. ఈనెల 21వ తేదీ నుంచి బిడ్లను దాఖలు చేయనున్నారు. మార్చి 6వ తేదీతో టెండర్ల ప్రక్రియ ముగుస్తుంది. 14వ తేదీన వేలం నిర్వహిస్తామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు.

అద్దె బస్సుల విధానం వల్ల సంస్థకు ఖర్చు తగ్గుతుందన్న ఆలోచనే తప్ప.. ప్రయాణికులకు మెరుగైన ప్రయాణం కల్పించాలనే అంశాలను గాలికొదిలేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశాక సంస్థను ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయించడం దారుణమని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బందిని భర్తీ చేయాల్సిన ఈ పరిస్థితుల్లో ఆ పని చేయకుండా అద్దె బస్సులను తీసుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. అద్దె బస్సులను తీసుకుంటే డ్రైవర్ల అవసరముండదని, ఆ బస్సులను పంపేవారే డ్రైవర్లను నియమించుకుంటారని అధికారులు భావిస్తున్నారు. కాగా, ఆర్టీసీలో అద్దె బస్సులను తీసుకునే విషయంలో ఒక ఒప్పందం ఉంది. దానిప్రకారం 10 శాతం అద్దె బస్సులను మించి తీసుకోవటానికి వీల్లేదు. నాలుగేళ్లలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే అర డజనుకుపైగా టెండర్లు పిలిచారు. దీంతో సంస్థలో అద్దె బస్సుల శాతం ఇప్పటికే 25 శాతం దాటిపోయింది. తాజాగా పిలిచిన టెండర్ల ద్వారా ఇది 30 శాతానికి చేరింది.

అవినీతికి ఆస్కారం

అద్దె బస్సుల పేరుతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. ఇంతకుముందు పిలిచిన టెండర్లను ఆధారం చేసుకుని కొంతమంది వివిధ కార్పొరేషన్లతో కలిసి సబ్సిడీల కోసం బస్సుల కొనుగోలు డ్రామాకు తెరతీశారు. బస్సులు కొనకుండానే సబ్సిడీలు మింగేశారు. డ్రైవర్లు దూరప్రాంత రూట్లకు వెళ్లిన సందర్భంలో డబ్బు వసూలు చేసుకుని ఉడాయించిన ఉదంతాలు కూడా ఉన్నాయి. ప్రతి అద్దె బస్సు యజమాని ఆర్టీసీ అధికారులకు రూ.3 వేల నజరానా చెల్లించుకోవాల్సి ఉంది. అలా చెల్లిస్తేనే డీజిల్ బిల్లులు పెడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఇక మాటల్లేవ్.. చేతలే..!

'మీకిదే లాస్ట్ వార్నింగ్. ఇక మాటల్లేవు. చేతలే ఉంటాయి. మరోమారు విజయవాడ రూరల్ మండల పరిధిలో అక్రమ క్వారీయింగ్ జరుగుతుందని ఫిర్యాదు వస్తే మీ అందరిపై చర్యలు తీసుకుంటా? బీ కేర్‌ఫుల్. ఇంత దారుణంగా తవ్వుకుపోతుంటే మీరంతా ఏమి చేస్తున్నారు? ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోరా? అక్రమ క్వారీయింగ్‌ను ఎందుకు ఆపటం లేదు? ఎందుకు స్పందించటం లేదు? ఎక్కడెక్కడ అక్రమ మైనింగ్ జరిగిందో లెక్కలు తీయండి. నిర్ధారణ చేయండి. జరిగిన వ్యవహారాలపై ఏం చేయాలో అది చేస్తాం'

• అక్రమ మైనింగ్‌ను పరిశీలించాక.. రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు స్పందన ఇది.



వేమవరం, జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లిలో క్వారీయింగ్ ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

మైనింగ్ అక్రమాలపై మౌనం వహించిన అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ హెచ్చరిక

- ఫిర్యాదులొచ్చినా ఎందుకు పట్టించుకోలేదు..
- ఈసారి తవ్వితే యంత్రాలను సీజ్ చేయండి..
- రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, ఫారెస్ట్, పోలీసు అధికారులకు మాస్ వార్నింగ్
- సొరంగాల్లా తవ్వుకుపోతుంటే ఏమి చేస్తున్నారని మండిపాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ప్రభుత్వ భూములు, వేమవరం కొండ తవ్వకాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన ప్రత్యేక కథనాల నేపథ్యంలో, కలెక్టర్ నేరుగా రంగంలోకి దిగారు. అంతకు ముందు స్పందనలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విజయవాడ రూరల్ మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ప్రాంతాల్లో కలెక్టర్ ఢిల్లీరావు సుడిగాలి పర్యటన చేశారు. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ ఇలా జిల్లా స్థాయి యంత్రాంగమంతా కదిలి వచ్చింది. దీంతో రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ శాఖల అధికారులు హడలెత్తిపోయారు. విజయవాడ తహసీల్దార్, మైనింగ్ ఏడీ, ఇరిగేషన్ అధికారులు, స్థానిక పోలీసులు తనిఖీల సందర్భంగా హాజరయ్యారు. ముందుగా జక్కంపూడి, వేమవరం కొండ ప్రాంతాల్లో జరిగిన అక్రమ మైనింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఆ తర్వాత కొత్తూరులోనే సర్వే నెంబర్ 244లో వాగు పోరంబోకు ప్రభుత్వ భూమిలో జరిపిన తవ్వకాలను పరిశీలించారు. ఎగువన ఉన్న వసంతరాయల తిప్పను తొలచేసిన దృశ్యాలను ప్రత్యక్షంగా చూశారు. తాడేపల్లిలో జరిగిన అక్రమ తవ్వకాలను పరిశీలించారు. కొండలను పిండేసేలా తవ్విన దృశ్యాలను ప్రత్యక్షంగా చూసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నివ్వెరపోయారు. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఈ స్థాయిలో తవ్వారా అని ఆశ్చర్యపోయారు.

మీరంతా ఏం చేస్తున్నారు?

ఇంత భారీఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని రెవెన్యూ, మైనింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహించారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు నీళ్లు నమిలారు. కలెక్టర్ వచ్చిన విషయాన్ని తెలుసుకుని ఇదే సందర్భంలో స్థానిక గ్రామస్థులు కలెక్టర్ ఢిల్లీరావును కలిశారు. స్థానికుడు మెండెం జమలయ్య కలెక్టర్‌కు తన దగ్గర ఉన్న ఆధారాలను చూపించాడు. కొత్తూరు తాడేపల్లి, పాతపాడు, జక్కంపూడి, వేమవరం, పోలవరం గట్లు వెంబడి పెద్దఎత్తున అక్రమ క్వారీయింగ్ జరిగిన ఉదంతాలను తాము డ్రోన్లతో చిత్రీకరించిన దృశ్యాలను చూపించారు. వాటిని చూసి కలెక్టర్ నివ్వెరపోయారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) కూడా 120 ఎకరాలను అక్రమంగా తవ్వేశారని నిర్ధారించిందని, అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవటం వల్ల ఆ తర్వాత మరింత రెచ్చిపోయి మరో 280 ఎకరాలకుపైగా తవ్వేశారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ...

ఇంతలా మైనింగ్ జరుగుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రెవెన్యూ తహసీల్దార్‌ను కలెక్టర్ ప్రశ్నించారు. అక్రమ క్వారీయింగ్ జరుగుతున్న సందర్భంలో తాను డిప్యూటేషన్ మీద వేరేచోట ఉన్నానని, తాను ఇటీవలే ఇక్కడికి వచ్చానని తెలిపారు. తాను వచ్చినప్పటి నుంచి తన దృష్టికి వచ్చిన అంశాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నానని వివరించారు. దీంతో స్థానికులు జోక్యం చేసుకుని అక్రమ మైనింగ్‌ను అడ్డుకున్న గత తహసీల్దార్‌ను డిప్యూటేషన్ మీద బయటకు పంపి ఈ రకంగా సహజ వనరులను కొల్లగొట్టారని పేర్కొన్నారు. మెండెం శ్రీనివాసరావు జోక్యం చేసుకుంటూ మైనింగ్ అధికారులపై ఫిర్యాదు చేశారు. మైనింగ్ అధికారులకు తాము ఎన్నోసార్లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టిస్తామన్నా ఆ దిశగా చర్యలు తీసుకోలేదని చెప్పారు. పదేపదే ఫోన్లు చేసి గంటల తరబడి కార్యాలయాల్లో ఉంటే తప్ప బయటకు రావటం లేదని, వచ్చినా వేరేచోటకు వెళ్లిపోయి.. తవ్వకాలు ఆగిపోయాక వచ్చి ఏమీ లేవని అంటున్నారని, ఎక్కడా తవ్వకపోతే ప్రత్యక్షంగా మీరు చూస్తున్నవి నిజమే కదా అన్నారు. మైనింగ్ అధికారులను ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. దీంతో మైనింగ్ అధికారులు ఎన్నో ఫైన్లు వేశామని లెక్కలు చెప్పసాగారు. దీంతో కలెక్టర్ అసహనంతో.. లారీలను పట్టుకోవటం కాదయ్యా.. మిషన్లను సీజ్ చేస్తే అక్రమ క్వారీయింగ్ ఉండదూ కదా అని గద్దించారు. రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖల అధికారులు ఎవరికి వారు ఒకరి మీద ఒకరు కలెక్టర్‌పై నెపం వేసుకునే ప్రయత్నం చేశారు. దీంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్లెదుట అక్రమ మైనింగ్ కనిపిస్తుంటే చేష్టలుడిగి చూస్తారా? ఒకరిమీద ఒకరు చెప్పుకుంటారా ? అని గద్దించారు. ఇప్పటి వరకు జరిగిన అక్రమ క్వారీయింగ్ లెక్కలు తీయాలని, నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇక మీదట ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తక్షణం అన్ని శాఖలు స్పందించి ముందు యంత్రాలను సీజ్ చేసేయండి అని ఆదేశించారు. ఏ ఒక్కశాఖ అయినా తమది కాదని ఒకరి మీద ఒకరు వేసుకుంటే వ్యవహారం సీరియస్‌గా ఉంటుందని హెచ్చరించారు. ఇక మీదట ఒక్క ఫిర్యాదు వచ్చినా అందరిపై సీరియస్‌గా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ నుంచి

పోటీకి సై

- పెరుగుతున్న ఆశావహులు..షర్మిల రాకతో కేడర్‌లో ఉత్సాహం
- ఎన్టీఆర్, కృష్ణాలో అసెంబ్లీకి పోటీకి 112 దరఖాస్తులు
- 2 లోక్‌సభ స్థానాలకు 8 దరఖాస్తులు..సంఖ్య పెరిగే అవకాశం
- 23న కాంగ్రెస్, వామపక్షాల భేటీ..పోటీ చేసే స్థానాలపై చర్చ

(విజయవాడ-ఆంధ్రజ్యోతి)

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి ఆశావహులు ఉవ్విళ్లూరుతున్నారు. పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి తాము బరిలోకి దిగుతామని అభ్యర్థులు ఒక్కొక్కరుగా ముందుకొస్తున్నారు. పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్న ఆశావహుల సంఖ్య పెరుగుతోంది. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి సుమారు 8మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. విజయవాడ, మచిలీపట్నం లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేయడానికి ఒక్కోస్థానానికి నలుగురు చొప్పున దరఖాస్తులు చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య కంటే ఈ ఏడాది జరగబోయే ఎన్నికలకు దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య పెరిగిందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 29వ తేదీ వరకు సమయం ఉన్నందున అభ్యర్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఈ దరఖాస్తులన్నీ విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ పై అంతస్తులో ఉన్న వార్‌రూమ్‌కు చేరుతున్నాయి. దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిశాక నియోజకవర్గాలు, సామాజికవర్గాల వారీగా వాటిని వడబోస్తారు. ఆ తర్వాత జాబితాను పీసీసీలోని ఎన్నికల కమిటీకి పంపుతారు. ఆ తర్వాత అభ్యర్థులను ఖరారుచేస్తారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వారితో పాటు నాడు వైఎస్‌కు సన్నిహితంగా మెలిగి తర్వాత తటస్థంగా ఉన్నవారు ఎమ్మెల్యే టికెట్లను ఆశిస్తున్నారు. గెలుపు అవకాశాలను పక్కన పెడితే ఈసారి కాంగ్రెస్‌కు ఓటు శాతం పెరుగుతుందన్న భావనను పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం వైసీపీపై అన్ని వర్గాల్లోనూ తీవ్రమైన అసంతృప్తి కనిపిస్తోంది. అధికార పార్టీలో అసంతృప్తిగా ఉన్న పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్ జెండా పట్టుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో దరఖాస్తుల సంఖ్య 150 వరకు పెరుగుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయ పడుతున్నాయి. లోక్‌సభ స్థానాలకు మరో పది దరఖాస్తులు వరకు రావచ్చంటున్నారు.

23న సీట్లు ఖరారు!

ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావించింది. దీంతో ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల నుంచి పోటీ చేయడానికి అభ్యర్థులు ముందుకొచ్చారు. ఈ ఎన్నికల్లో వామపక్షాలు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలని నిర్ణయించుకున్నాయి. ఎవరెవరు ఏయే నియోజకవర్గాల్లో పోటీ చేయాలన్న దానిపై చర్చించడానికి విజయవాడలో ఈనెల 23న కాంగ్రెస్, వామపక్షాలు భేటీ కావాలని నిర్ణయించుకున్నాయి. సీపీఎం, సీపీఐకి ఎన్ని సీట్లివ్వాలి. కాంగ్రెస్ ఏయే స్థానాల్లో పోటీ చేయాలన్న దానిపై నిర్ణయం తీసుకోనున్నారు.

పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

- 3,472 కేంద్రాల్లో పరీక్షలు .. ప్రశ్నపత్రాలకు ప్రత్యేక కోడ్
- ఎవరు లీక్ చేసినా గుర్తించేలా సాంకేతిక పరిజ్ఞానం
- మార్చి 31 నుంచి మూల్యాంకనం: ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి

పెడన, ఫిబ్రవరి 17: "పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. 6,23,000 మంది రెగ్యులర్, 1,02,000 మంది ప్రైవేటు విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. వీరికోసం 3,472 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం." అని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి అన్నారు. శనివారం పల్లోటి హైస్కూల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లకు పరీక్షల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, 8.45 గంటలకల్లా హాలులోకి అనుమతిస్తామని తెలిపారు. ప్రశ్నపత్రాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక కోడ్‌తో రూపొందించామని, ఈ కోడ్ ఆధారంగా ప్రశ్నపత్రాన్ని ఎవరైనా లీక్ చేస్తే అది ఎక్కడ నుంచి వచ్చింది, ఏ జిల్లా, ఏ ఊరు, ఏ సెంటర్, పరీక్ష హాలు, ఏ విద్యార్థి నుంచి వచ్చిందీ తెలిసిపోతుందన్నారు. ఆ పరీక్ష గదిలో ఇన్విజిలేటర్, ఆ సెంటర్‌కు సంబంధించిన సీఎస్, డీవోలతోపాటు ఆ విద్యార్థిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి జిల్లాలో నాలుగు సెంటర్ల చొప్పున సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ఆ జిల్లా కేంద్రానికి అనుసంధానం చేశామని డీఈవోలు పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ విద్యార్థులు 3800 మంది ఉన్నారని, వీరు స్థానిక పరీక్షా కేంద్రంలోని 9వ తరగతి విద్యార్థుల సాయంతో పరీక్ష రాస్తారని తెలిపారు. అనివార్య కారణాల వల్ల అరగంట ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతిస్తామన్నారు. మొత్తం ఏడు పరీక్షలు ఉంటాయని, పీఎస్, ఎన్ఎస్ పరీక్షలు వేరు వేరుగా ఉంటాయని ఆయన తెలిపారు. పరీక్షలు ముగియగానే మార్చి 31 నుంచి జిల్లా కేంద్రాలలో మూల్యాంకనం ప్రారంభమవుతుందన్నారు. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో పల్లోటి హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో దేవానందరెడ్డిని అప్సా నాయకులు సన్మానించారు.

గేట్లు వేసి బంధించి ఆసరా సభ

- బయటకు వెళ్లనీయాలంటూ డ్వాక్రా మహిళల ఆగ్రహం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17: ఆసరా చెక్కుల పంపిణీ పేర అధికార పార్టీ నాయకులు నిర్వహించే సభలను విజయవంతం చేసేందుకు క్రాంతిపథం సిబ్బంది చేస్తున్న చర్యలతో మహిళలు అనేక అవస్థలు పడుతున్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేక విధాలుగా బెదిరించి మహిళలను సభకు రప్పించారు. సభలో తాగునీరు సరఫరా చేయలేదని, కాలకృత్యాలు తీర్చుకునే అవకాశం లేదని మహిళలు వాపోయారు. మూడురోజుల క్రితం రెడ్డిగూడెంలో, రెండ్రోజుల క్రితం మైలవరంలో, శనివారం జి.కొండూరులో నిర్వహించిన చెక్కుల పంపిణీలో ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీ మాట్లాడుతుండగానే సగానికిపైగా మహిళలు సభ నుంచి వెళ్లిపోవడాన్ని గమనించిన అధికార పార్టీ నాయకులు, క్రాంతి పథం సిబ్బంది ఇబ్రహీంపట్నం సభలో మహిళలను లోనికి పోనిచ్చి బయటకు రాకుండా గేట్లకు తాళాలేసి బంధించారు. దీంతో మూడు గంటలపాటు మంటుటెండలో నిలువ నీడలేక, కూర్చునేందుకు సరిపడా కుర్చీలు లేక ఇబ్బందిపడ్డారు. దీంతో బయటకు వెళ్లేందుకు మహిళలు ప్రయత్నించారు. కార్యాలయం గేట్లు మూసి మహిళలను బంధించడంతో మండుటెండలో మహిళలు మగ్గిపోయారు. ఎందుకమ్మా ఇలాంటి సభలు పెట్టి మాప్రాణాలు తీస్తారు. తాగేందుకు మంచినీరు లేదు. బీపీలు, మధుమేహాలు ఉన్నవాళ్లం ఎందుకు ఇంతసేపు మమ్మల్ని బంధించారు అని మహిళలు బుక్ కీపర్లపై ఆగ్రహం వ్యక్తంచేశారు.



ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో బుక్‌కీపర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు

గొర్రెలపైకి దూసుకెళ్లిన టిప్పర్

- ఏడు గొర్రెలు మృతి..మరో నాలిగింటికి విరిగిన కాళ్లు

చల్లపల్లి, ఫిబ్రవరి 17: చల్లపల్లి-మచిలీపట్నం ప్రధాన రహదారిపై టిప్పర్ వేగానికి గొర్రెలు బలయ్యాయి. సాలిపేట వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఏడు గొర్రెలు అక్కడిక్కడే మృతిచెందాయి. మరో నాలుగు గొర్రెలకు కాళ్లు విరిగాయి. శనివారం సాయంత్రం సాలిపేట వద్ద శ్మశానవాటిక నుంచీ గొర్రెలమంద మేతమేసి బయటకువస్తుండగా, మచిలీపట్నం వైపు నుంచి వస్తున్న టిప్పర్ గొర్రెలపైగా దూసుకువెళ్లింది. పుచ్చగడ్డ గ్రామానికి చెందిన డొక్కు కృష్ణ అనే గొర్రెల కాపరికి చెందిన ఏడు గొర్రెలు మృతిచెందాయి. మరో నాలుగు గొర్రెలకు కాళ్లు విరిగాయి. పెద్ద సైజు గొర్రెలు చనిపోవడం, నాలుగు జీవాలకు కాళ్లు విరగటంతో గొర్రెల కాపరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంత ఘోర ప్రమాదం జరిగినా టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోయాడని, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చిన్నబాబు సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.



డిమాండ్లు ఆమోదించేంత వరకు..

మచిలీపట్నం ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న ఏపీ జేఏసీ నాయకులు

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు కృష్ణాజిల్లా వ్యాప్తంగా శనివారం ఉద్యమబాట పట్టారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమబాటను వీడేదిలేదని ఉద్యోగులు నినదించారు. సర్వీసు సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, మధ్యంతర భృతిని విడుదల చేయాలని ఉద్యోగులు నినాదాలు చేశారు. పామర్రు, గుడివాడ మొవ్వ, అవనిగడ్డ, పెనుమలూరు తదితర ప్రాంతాల్లో జేఏసీ నాయకులు ధర్నాలు చేశారు.

ఉద్యమబాటే

కృష్ణా కలెక్టరేట్‌లోని ధర్నాచౌక్ వద్ద ధర్నాలో ఏపీ జేఏసీ నాయకులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: తమ న్యాయమైన డిమాండ్లు ఆమోదించేంత వరకు ఉద్యమబాట వీడబోమని ఏపీ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. కృష్ణా కలెక్టరేట్ ధర్నాచౌక్‌వద్ద ఏపీ జేఏసీ నాయకులు ధర్నా చేశారు. 11, 12వ పీఆర్సీలను అమలు చేయాలని ఏపీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మూడురోజులుగా ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నా, మధ్యాహ్న భోజనవిరామ సమయంలో ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

చలో విజయవాడకు వెళ్లకుండా సీపీఎస్ ఉద్యోగులకు పోలీసుల నోటీసులు

వైసీపీ పాలనలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు గతంలో ఎన్నడూ లేనంతగా ఇబ్బంది పడుతున్నారని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి లెనిన్‌బాబు, ఏపీ జేఏసీ మచిలీపట్నం డివిజన్ అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018 నుంచి 2022 వరకు చెల్లించాల్సిన డీఏ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. అధికారం చేపట్టిన వారం వ్యవధిలో సీపీఎస్‌ను రద్దుచేస్తామని చెప్పినా, ఇంతవరకు అమలు చేయకపోగా, సీపీఎస్ ఉద్యోగులు ఆదివారం చలో విజయవాడ కార్యక్రమం తల పెడితే పోలీసుల ద్వారా నోటీసులు జారీచేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మధ్యంతర భృతిని 30శాతం పెంచి 1జూలై 2023నుంచి మంజూరు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని జేఏసీ రాష్ట మహిళా విభాగం కన్వీనర్ రమాదేవి ఆగ్రహం వ్యక్తంచేశారు.



గుడివాడలో..

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

పెండింగ్‌లో ఉన్న డీఎలను విడుదల చేయాలని ఉద్యోగులు ఎంతోకాలంగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఏపీ జేఏసీ కృష్ణా విభాగం నాయకుడు హేమప్రకాష్, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోషియేషన్ నాయకుడు వి.ఆంజనేయులు అన్నారు. 2023 జనవరి 1, 2023 జూలై 1లవి రెండు డీఏలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబరు 1 తర్వాత ఉద్యోగంలో చేరిన వారికి పాతపెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, వారి సర్వీసును రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు ఆదేశాలు ఇచ్చినా ఇంత వరకు ఈ ప్రక్రియను పూర్తిచేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు. ఉద్యోగులు అలవికాని డిమాండ్లు చేయడం లేదని వారన్నారు.



మాట్లాడుతున్న ఎ.విద్యాసాగర్

ప్రభుత్వ నిర్బంధాలను దాటి

ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం

- ఉద్యోగులారా సిద్ధం కండి
- ఏపీజేఏసీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఎ.విద్యాసాగర్ పిలుపు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): "ఐదేళ్లవుతున్నా ఉద్యోగులకు ఈ ప్రభుత్వం మేలు చేయలేదు. ఇకపై చేస్తుందన్న ఆశలు లేవు. ఉద్యమంలోకి దిగాం కాబట్టి దీనిని మరింత ఉధృతం చేద్దాం. ఇప్పటి వరకు చేస్తున్న ఉద్యమాలను మించి రానున్న రోజులలో గట్టిగా ఆందోళనలు చేద్దాం. ఉద్యమాలను అణిచివేసేందుకు ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలను ప్రయోగించినా, ఈ ప్రభుత్వానికి ఉద్యోగుల ఉద్యమ సత్తాను చాటుదాం. సమస్యలను పరిష్కరించుకునేదాకా పోరాడదాం.. సిద్ధంగా ఉండండి" అని ఉద్యోగులకు ఏపీజేఏసీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఎ.విద్యాసాగర్ పిలుపునిచ్చారు. ఈనెల 20న విజయవాడలో తలపెట్టిన మహా నిరసన కార్యక్రమంపై జిల్లా నాయకత్వంతో శనివారం ఆయన గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవో భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. శనివారం ధర్నాచౌక్‌లో తలపెట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకునేందుకు యత్నించడం దారుణమన్నారు. ప్రభుత్వ అణచివేత విధానాలను ఎదుర్కొనేలా ఏపీజేఏసీలోని ఉద్యోగ సంఘాలన్నీ నిరంతరం చర్చించుకుని ప్రణాళికలు రూపొందించుకో వాలని, ఇకపై పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని సూచించారు.

మునుపెన్నడూ చూడని నిర్బంధాలు, కుట్రలు

"34 ఏళ్లుగా ఎంతోమంది ముఖ్యమంత్రులు, ప్రభుత్వాలను చూశాం. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని గుర్తించి సమస్యలను చర్చించి పరిష్కరించేవారు. ఉద్యోగులపై కక్షగట్టి కుట్రలు, నిర్బంధాలు ప్రయోగించటం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నాం. ఈ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తోంది." అని ఏపీ జేఏసీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎండీ ఇక్బాల్ అన్నారు. సమావేశంలో ఏపీజేఏసీ విజయవాడ నగర అధ్యక్షుడు సీహెచ్ శ్రీరామ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు వీఎస్ సాయిరాం, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయీస్ చైర్మన్ ఎ.సాంబశివరావు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.రాజబాబు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ ఫ్లెక్సీలు చించివేత



జుజ్జూరులో వేర్వేరు చోట్ల గుర్తు తెలియని వ్యక్తులు చించేసిన ఫ్లెక్సీలు

వీరులపాడు, ఫిబ్రవరి 17: జుజ్జూరు గ్రామంలో వారం క్రితం టీడీపీ కార్యాలయాన్ని పార్టీ సీనియర్ నాయకుడు కేశినేని శివనాథ్(చిన్ని), నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈసందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. వాటిని గుర్తుతెలియని వ్యక్తులు చించేయడం ప్రారంభించారు. ఒకటి కాదు రెండు కాదు, టీడీపీ ఫ్లెక్సీ కనబడితే కట్ చేస్తున్నారు. రెండ్రోజుల క్రితం టీడీపీ నాయకుడు కొమ్మూరు శేషు కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఆయన వీరులపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. అయినా ఫ్లెక్సీలు ధ్వంసం చేయడం ఆపలేదు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఫ్లెక్సీలు చించేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు కోరుతున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని కేసు నమోదు చేస్తామని ఎస్సై మహాలక్ష్ముడు చెప్పారు.

జగన్ కంటే

పెద్ద సైకో కేశినేని నాని

- ఆయనో పెద్ద అవినీతిపరుడు, వసూల్ రాజా
- ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని ఒకరి వద్ద రూ.కోటి, మరొకరి వద్ద రూ.4 కోట్లు వసూలు చేశారు
- సోదరుడిపై కేశినేని చిన్ని ఆరోపణలు

విద్యాధరపురం, ఫిబ్రవరి 17: సీఎం జగన్ కంటే పెద్ద సైకో ఎంపీ కేశినేని నాని అని టీడీపీ సీనియర్ నాయకుడు కేశినేని శివనాథ్(చిన్ని) విమర్శించారు. మొగల్రాజపురంలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో నానిపై సోదరుడు చిన్ని విమర్శనాస్త్రాలు సంధించారు. నమ్మిన వారిని నానీ నట్టేట ముంచేస్తాడని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యే టిక్కెట్లు ఇప్పిస్తానని కొందరికి ఆశచూపి నానీ డబ్బులు వసూలు చేశాడన్నారు. వాటిని తిరిగి ఇవ్వకుంటే ఆధారాలతో సహా తాను నిరూపిస్తానని చిన్ని తెలిపారు. టీడీపీలో ఉన్నప్పుడు కోవర్టుగా నానీ వ్యవహరించేవాడని అన్ని విషయాలు జగన్‌కు చేర వేసేవాడని ఆరోపించారు. విజయవాడ పశ్చిమ, మైలవరం నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని కొందరి వద్ద నాని డబ్బులు వసూలు చేశారన్నారు. ఒకరు కోటి రూపాయలు ఇవ్వగా, మరొ కరు నాలుగు కోట్లు ఇచ్చారన్నారు. ఈ ఆరాచకాలన్నీ త్వరలోనే బయటకు వస్తాయన్నారు. డబ్బులు తిరిగి ఇవ్వకుంటే మీడియా ముందుకు వారం దరు వస్తారని హెచ్చరించారు. తన కుటుంబంలో శుభకార్యానికి తన స్నేహితుని వద్ద డబ్బులు తీసుకుని ఇవ్వకుండా అతనిని నానీ రోడ్డున పడేశాడని ఆరోపించారు. నానీ నటన, ఆటలు ఇక సాగవన్నారు. ఇవే చివరి ఎన్నికలని గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబు అరెస్టు సమయంలో కోవర్ట్ ఆపరేషన్ చేసి నానీ నటించారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు టికెట్లు అమ్ముకుంటున్నాడంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడన్నారు. సీఎం జగన్‌కు దోచుకోవడం-దాచుకోవడం, సామాన్యులను పీడించడం బాగా తెలుసునని, తాను సిద్ధమని పోస్టర్లు వేయించుకుంటే టీడీపీలోకి వెళ్లడానికి తాము సిద్ధమని వైసీపీ నాయకులు చెబుతున్నారన్నారు. కేశినేని నాని వెంట క్యాడర్ ఎవ్వరూ వెళ్లలేదన్నారు. కేశినేని నాని కార్యాలయం ఇప్పుడు జనం లేక వెలవెలబోతుందన్నారు. ప్రజలు నానీని వ్యతిరేకిస్తున్నారని, ప్రజా బలం లేని అతనికి టికెట్ ఇవ్వడం జగన్‌కు కూడా ఇష్టం లేదన్నారు. తంగిరాల సౌమ్య సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అని నానీ తక్కువ చదువుకున్నాడని ఆమెను విమర్శించే స్థాయి నానికి లేదన్నారు. తండ్రి చనిపోతే ప్రజాసేవ చేయడానికి ఉద్యోగాన్ని వదిలి సౌమ్య ప్రజా జీవితంలోకి వచ్చారన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికా రంలోకి వస్తుందని తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్మోహన్‌రెడ్డి, కేశినేని భవన్ నుంచి కేశినేని నాని పారిపోయి తెలంగాణకు వెళతారన్నారు.

ఇంద్రకీలాద్రిపై నేడు

మల్లేశ్వరాలయ పునఃప్రారంభం

వన్‌టౌన్, ఫిబ్రవరి 17: ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం పునః ప్రారంభించనున్నారు. ఉదయం 11 గంటల 45 నిమిషాలకు స్వర్ణ శిఖరానికి కుంభాభిషేకం చేస్తారు. పంచాహ్నిక దీక్షతో ఈనెల 14 నుంచి హోమాలు, పూజలు నిర్వహించారు. యంత్రాలకు కళాపకర్షణ, యంత్రశుద్ధి చేశారు. చివరిగా ధాన్యాధివాసం, వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ఉదయం శాంతి పఠనంతో కార్యక్రమాలు మొదలయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవచనం, మంటపపూజలు, మంటపహోమాలు, అంగహోమం, ధాన్యాధివాసం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈవో కేఎస్ రామారావు, స్థానాచార్యుడు శివప్రసాద్‌శర్మ, ఉపప్రధాన అర్చకుడు కోటప్రసాద్, వైదిక కమిటీ సభ్యుడు యజ్ఞనారాయణ శర్మ పాల్గొన్నారు. ఆలయ పునరుద్ధరణకు తలపెట్టినప్పుడు మూలవిరాట్టుకు బదులుగా ఆలయంలోని నటరాజస్వామి గుడి వెనుక బాలాలయం ఏర్పాటు చేసి అక్కడ శివలింగానికి మూలవిరాట్టుకు ఉన్న శక్తులన్నీ ఆపాదింపచేస్తూ కళాపకర్షణ చేశారు. ఆదివారం బాలాలయంలోని శివలింగానికి ఉన్న శక్తులన్నీ మూలావిరాట్టుకు అనుసంధానం చేస్తారు. మల్లేశ్వరస్వామివారికి కళాపకర్షణ చేస్తారు. గోపురంపై స్వర్ణ శిఖరాన్ని ప్రతిష్టించి కుంభాభిషేకం చేస్తారు. కుంభాభిషేకానికి పైకి ఎక్కేందుకు కర్రలతో నిచ్చెనలను నిర్మించారు. పరిమిత సంఖ్యలోనే శిఖరం వద్దకు చేరుకు నేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి కంటే ముందుగానే మల్లేశ్వరుడి దర్శనాన్ని భక్తులకు అందించాలని ప్రత్యేక కార్యక్రమంగా పంచాహ్నిక దీక్షతో కార్యక్రమాన్ని తల పెట్టారు. తొలిరోజు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దీక్ష కార్యక్రమాన్ని, హోమాలను, క్రతువులను ప్రారంభించారు.



అసంపూర్తిగా పనులు

ఆలయ పునరుద్ధరుణ పనులు సంపూర్తి కాలేదు. ఇంకా కొన్ని పనులు మిగిలే ఉన్నాయి. మహాశివరాత్రికి భక్తులకు స్వామివారి దర్శనం అందించాలని ప్రధానమైన పనులను ముగించి కార్యక్రమాన్ని చేపట్టారు.

రేపటి నుంచి

వీరమ్మ తిరునాళ్ల

ఉయ్యూరు, ఫిబ్రవరి 17: వీరమ్మ తిరునాళ్ల సోమవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. ఏటా భీష్మ ఏకాదశి రోజున ప్రారంభమై 15 రోజులపాటు అత్యంత వైభవంగా జరుగుతాయి. రెండు తెలుగు రాష్ట్రాలనుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటారు. సోమవారం రాత్రి రావిచెట్టు సెంటర్ సమీపాన ఉన్న మెట్టినింటి నుంచి అమ్మవారు బయలుదేరతారు. వేలాది మంది భక్తుల గండదీపాలు అందుకుంటూ తిరుగు గండ దీపాల భక్తులు వెంటరాగా ఊరంతా ఊరేగి మరుసటిరోజు సెంటర్ సమీపాన ఉన్న ఊయల స్తంభాల వద్ద ఊయలలూగి సాయంత్రం ప్రధాన రహదారి పక్కన ఉన్న ఆలయానికి చేరుకుని భక్తులకు దర్శనమిస్తారు. తిరునాళ్లలో ప్రధానమైన శిడిబండి వేడుక 11వ రోజు నిర్వహిస్తారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులు, ఉయ్యూరు నగర పంచాయతీ, పోలీసు శాఖ పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది.



భక్తులకు అసౌకర్యం కలగనీయొద్దు: జోగి

పదిహేను రోజులపాటు వీరమ్మ తిరునాళ్లలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు, ఆలయ కమిటీని మంత్రి జోగి రమేశ్ ఆదేశించారు. తిరునాళ్ల ఏర్పాట్లపై రెవెన్యూ మున్సిపల్, పోలీస్, విద్యుత్ అధికారులు, ఆలయ కమిటీతో శని వారం నగరపంచాయతీ కార్యాలయంలో ఆయన సమీ క్షించారు. చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ సురేశ్, హర్షదుస్సీసా, నగరపంచాయతీ కమిషనర్ వెంక టేశ్వరరావు, గన్నవరం డీఎస్పీ జయ సూర్య పాల్గొన్నారు.

ఎవరా ఇద్దరు!

- తెలుగు తమ్ముళ్లలో చిన్ని వ్యాఖ్యల కలకలం
- నాని కోవర్టులపై టీడీపీలో మరోసారి చర్చ

(విజయవాడ - ఆంధ్రజ్యోతి): విజయవాడ పశ్చిమానికి చెందిన ఇద్దరు వ్యక్తుల వద్ద ఎంపీ కేశినేని నాని టికెట్లు ఇప్పిస్తానని కోట్లు దండుకున్నారంటూ టీడీపీ విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పర్యవేక్షకుడు కేశినేని చిన్ని చేసిన వ్యాఖ్యలు తెలుగు తమ్ముళ్లలో కలకలం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు మరోసారి నాని కోవర్టులపై టీడీపీలో చర్చకు దారితీశాయి. కేశినేని నాని టీడీపీ నుంచి వైసీపీలోకి జంప్ అయ్యాక ఆయనతోపాటు విజయవాడ పార్లమెంటు పరిధిలో పేరున్న టీడీపీ నాయకులు ఎవ్వరూ వెళ్లలేదు. కానీ కొందరు నాని కోవర్టులుగా టీడీపీలో కొనసాగుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడ పశ్చిమానికి చెందిన ఇద్దరు టికెట్ల కోసం నానికి డబ్బులు ఇచ్చారంటూ చిన్ని చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఎవరా ఇద్దరు అన్న చర్చ టీడీపీలో జోరుగా సాగుతోంది. వీరిలో ఒకరు మైనారిటీవర్గానికి చెందిన వారని, మరొకరు మార్వాడీ సామాజికవర్గానికి చెందిన వారని టీడీపీ వర్గాలు చెబుతున్న మాట. ఈ ఇద్దరిలో ఒకరు సుమారు కోటి రూపాయల వరకు సమర్పించుకోగా, మరొకరు రూ.4 కోట్లు వరకు నానికి ఇచ్చినట్లు చెబుతున్నారు. విజయవాడ పశ్చిమలోనే కాకుండా మైలవరం నియోజకవర్గంలోనూ పలువురి వద్ద టికెట్ల పేరుతో నాని డబ్బులు తీసుకున్నాడని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. చిన్ని వ్యాఖ్యల నేపథ్యంలో నాని కోవర్టులు ఎవరు, నాని బాధితులు ఎవరు అన్న దానిపై టీడీపీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. నాని బాధితులు త్వరలోనే మీడియా ముందుకు వస్తారని చిన్ని పేర్కొన్నారు. ఇక కోవర్టులుగా ఉన్న వారి సంగతి పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని టీడీపీ నాయకులు చెబుతున్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యహవనం

మోపిదేవి, ఫిబ్రవరి 17: సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వైభవంగా సుబ్రహ్మణ్యహవనం నిర్వహించారు. ఆలయ ఈవో ఎస్.ఎస్.చక్రధరరావు స్వామికి ప్రత్యేక పూజలుచేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన దంపతులు హోమంలో పాల్గొనగా, వేదపండితులు కొమ్మూరి ఫణి కుమార్‌శర్మ, ప్రధాన అర్చకుడు బుద్ధు పవన్‌కుమార్ శర్మల ఆధ్వర్యంలో అర్చక బృందం హవనమును వేదమంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. వేదమంత్రోచ్ఛరణలతో మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకుడు బొప్పన సత్యనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ పండితులు

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)



బ్రాయిలర్ బర్డ్	149, 158, 169
చికెన్ విత్ స్కిన్	288
చికెన్ స్కిన్‌లెస్	298

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.42

23 నుంచి విజయరాజరాజేశ్వరీ దేవి ఆలయ వార్షికోత్సవం

కంకిపాడు, ఫిబ్రవరి 17 : పెనమలూరులోని విజయరాజరాజేశ్వరీ దేవి ఆలయ అష్టమ వార్షికోత్సవాన్ని ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈనెల 23న విజయగణపతి స్వామికి విశేష అభిషేకాలు, లలితాసహస్రనామ సామూహిక కుంకుమార్చన, వివిధ పూజా కార్యక్రమాలు, 24న పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్లరసా లతో విశేష అభిషేకాలు, సత్యనారాయణస్వామి వ్రతం, విష్ణుసహస్ర నామ పారాయణ, మహాగ ణపతి, సుబ్రమణ్యేశ్వరస్వామి, నవగ్రహ సహిత, మహా పాశుపత మృత్యుంజయ హోమం. 25న విజయ సుందరేశ్వరస్వామి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 మంది దంపతులతో విశేషంగా చండిహోమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

జోగి అక్రమార్జనను కక్కిస్తాం

మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, ఫిబ్రవరి 17 : అక్రమార్జనతో అందలమెక్కిన మంత్రి జోగి రమేశ్ అహంకారాన్ని అణిచి, అక్రమార్జనను కక్కిస్తామని, పెనమలూరు నుంచి మైలవరం పారదోలతామని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. తాడిగడప మునిసిపాలిటీ కార్యాలయం వద్ద తెలుగుదేశం, జనసేన నేతల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యాక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడు తూ, పెనమలూరు వైసీపీ సమన్వయకర్తగా వచ్చిన జోగి రమేశ్ వారం రోజుల్లోనే రిజిస్ట్రార్ కార్యాల యాలు, కాంట్రాక్టర్లు, మునిసిపాలిటీ కమిషనర్ల నుంచి కమీషన్లు గుంజుకుంటున్నాడన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా రోజుకు లక్షల్లో దండు కుంటున్నాడని, అసరా కార్యక్రమాలకు అక్కాచెల్లమ్మలకు పెడుతున్న భోజనాలు కూడా కాంట్రాక్టర్ల నెత్తిన రుద్దుతూ, బయటకు మాత్రం తన సొంత సొమ్ముతో భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు బిల్డప్ కొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిగడప, ఉయ్యూరు మున్సిపాలిటీల నుంచి మున్సిపల్ కమిషనర్లపై ఒత్తిడి తీసుకువచ్చి లక్షల రూపాయలు అక్రమంగా డ్రా చేస్తున్నార న్నారన్నారు. రాష్ట్రంతో పాటు పెనమలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు బోడె వెంకట్ రామ్, అనుమోలు ప్రభాకర్, వెలగపూడి శంకరబాబు, మార్పూడి ధనరామకోటేశ్వరరావు, కోయా ఆనంద్, కుర్నా రనేంద్ర, పీతా గోపి, మురళి, ముప్పా రాజా తదితరులు పాల్గొన్నారు.



తాడిగడప మునిసిపాలిటీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తదితరులు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

తెలుగుదేశం, జనసేన పార్టీల గెలుపే లక్ష్యంగా కార్యాకర్తలు, నాయకులు కృషి చేయాలని పెనమలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెనమలూరులో శనివారం నిర్వహించిన బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు సంయుక్తంగా రాష్ట్రంలో అధికారాన్ని సాధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమోలు ప్రభాకర్, మార్పూడి ధనరామ కోటేశ్వరరావు, కోయా ఆనంద్, సెంగెపు రంగారావు, తోటకూర భాస్కర్, కిలారు శ్రీను, యలమంచిలి ప్రసాద్, మన్నే కోటేశ్వరరావు, చెన్ను పాటి సాంబశివరావు, బలరాం, మేడూరి నాగరాజు, కృష్ణమోహన్, వీరంకి నాగేశ్వరరావు, గూడవల్లి సూర్య, కిరణ్, షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.



యనమలకుదురులో పర్యటిస్తున్న బోడె హేమ

యనమలకుదురులో..

యనమలకుదురులో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సతీమణి హేమతో పాటు అనంతనేని ఆజాద్, మొక్కపాటి శ్రీనివాసరావు, శొంఠి శివరామ ప్రసాద్, తమ్ము అశోక్ చక్రవర్తి, జన్ను నాగరాజు, వీరంకి కుటుంబరావు, షేక్ షకీల, మల్లంపాటి విజయలక్ష్మి, వెలగపూడి సబిత, తుమ్మల రామ్, పదాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 17 : సకాలంలో సాగునీరందకపోయినా ఆరుగాలం శ్ర మించి పండించిన పంట ఆర్బీకేలకు అమ్మినా ఇంత వరకూ నగదు జయచేయకపోవడం అన్యాయమని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పడకల శ్రీని వాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకులపాడులో శనివారం మాట్లాడుతూ, రైతులను వైసీపీ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందన్నారు. జనవరి 8వ తేదీ నుంచి సార్వా ధాన్యం తోలిన రైతుల బకాయిలు ఇప్పటి వరకూ చెల్లించకపోవడం ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమన్నారు. వరి పంట దక్కించుకు నేందుకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, అప్పులు చేసి ఈ క్రాప్ ద్వారా నమోదైన ఆర్బీకేలకు ధాన్యం తోలితే ఇంత వరకూ ఒక్క రూపాయి కూడా జమచేయపోవడం రైతులను దోచుకోవడమేనన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో

మాలాధారణ దీక్ష



భక్తులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ట్రస్టీ కాకాని అరుణ

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 17: స్థానిక నూజవీడు రోడ్డులోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేంకటేశ్వరస్వామి మాలాధారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాలాధారణ వేసుకునే భక్తులకు ఆలయ ట్రస్టీ కాకాని అరుణ నూతన వస్త్రాలు బహూకరించారు. నూతన వస్త్రాల తో పాటు పూజా సామాగ్రిని కూడా అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు చక్రావాధానుల సీతా రామ చార్యులు మాలాధారణ తీసుకున్న భక్తులకు దీక్షా ధారణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వై.శ్రీనివాస్ పర్యవేక్షణలో పలువురు భక్తులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి

ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం



పూజల్లో పాల్గొన్న దంపతులు

గన్నవరం, ఫిబ్రవరి 17 : మండలంలోని సూరంపల్లిలో సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 19న స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో గణపతి, శ్రీకృష్ణ, ధ్వజ, శిఖర పూర్వక హనుమత్ లక్ష్మణ సహిత సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రతిష్ఠ జరగనుంది. దీంతో తొలిరోజు వేద పండితులు ఆధ్వర్యంలో దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేక పూజలు చేశారు. హోమాలు, యజ్ఞ యాగాదులు నిర్వహించేం దుకు సిద్ధం చేసిన యాగశాలలో పండితులు హోమాలు ప్రారంభించారు. దేవస్థాన అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

టీడీపీ బ్యానర్ చించివేత

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 17 : గన్నవరం టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వాన్ని బలపరుస్తూ బాపులపాడు మండల నాయకులు వేలేరు అడ్డరోడ్డు సమీపంలో జంక్షన్ బైపాస్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సంసిద్ధం ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. ఫ్లెక్సీపై యార్లగడ్డ వెంకట్రావుతో పాటు, టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు ఫొటోలను ప్రముఖంగా ముద్రించారు. వీరితో పాటు బాపులపాడు మండలానికి చెందిన ముఖ్య నాయకుల ఫొటోలను కూడా ఫ్లెక్సీలో పొందుపరిచారు. శనివారం ఉదయానికల్లా ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. దయాల రాజేశ్వరరావు చించివేసిన ఫ్లెక్సీని పరిశీలించారు. యార్లగడ్డ వెంకట్రావుకు ప్రజలు బ్రహ్మారథం పలకడం చూసి ఓర్వలేక ఫ్లెక్సీపై అక్కసు తీర్చుకున్నారని రాజేశ్వరరావు వాపోయారు. ఇలాంటి చౌకబారు చర్యలకు దిగడం దుర్మార్గమన్నారు. రెచ్చగొట్టుడు చర్యలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతూ జంక్షన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాజేశ్వరరావు తెలిపారు.



వేలేరు అడ్డరోడ్డు వద్ద చించివేసిన సంసిద్ధం ఫ్లెక్సీని పరిశీలిస్తున్న దయాల రాజేశ్వరరావు

గ్రామాల్లో సూపర్ స్పెషాలిటీ సేవలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 17 : గ్రామీణ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ సేవలు అభినందనీయమని సర్పంచ్ పిల్లా అనిత అన్నారు. వీరవల్లిలో మమతలపందిరి ఆధ్వర్యంలో అను హాస్పిటల్స్ సహకారంతో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అనుహాస్పిటల్ వైద్యులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ అర్చన , డాక్టర్ రేవంత్, డాక్టర్ మణి తదితరులు 312మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని పీహెచ్‌సీ డాక్టర్ కిరణ్మయి, మమతలపందిరి వ్యవస్థాపకుడు లంక రమేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో అల్లాడి థెరిసా, గణేష్ స్వామీజీ, గూడవల్లి సుధాకర్, కోడెబోయిన బాబీ, మోర్ల ఆంజనేయులు, గుండపనేని ఉమావరప్రసాద్, మొవ్వా వెంకటేశ్వరరావు, సాంబశివరాయల్, వాసవి పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ అనిత, థెరిసా

పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

డీఈవో తాహిరా సుల్తానా



మాట్లాడుతున్న డీఈవో తాహిరా సుల్తానా

గన్నవరం, ఫిబ్రవరి 17 : పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని డీఈవో తాహిరా సుల్తానా అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంలతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో ఉండాలన్నారు. మార్చి నెలలో ప్రారంభం కానున్న 10వ తరగతి, ప్లస్ వన్ ఫలితాలలో విద్యార్థులు ఉత్తమంగా రాణించాలన్నారు. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసే విషయంలో హెచ్‌ఎంలు పర్యవేక్షిస్తూ సంబంధిత పాఠ్యాంశంలో ఏ విద్యార్థి వెనుకబడి ఉన్నాడో ఆ విద్యార్థినీ ఉపాధ్యాయుడు చైతన్య పరిచేలా చూడాలన్నారు. ఎంఈవో కెఆర్ కుమార్, హెచ్‌ఎం ఎన్ఆర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

పలువురికి యార్లగడ్డ పరామర్శ



పెరికీడు మాజీ సర్పంచ్ ప్రసన్న భర్త రవిని పరామర్శిస్తున్న యార్లగడ్డ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 17: ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్స పొందుతున్న పెరికీడు మాజీ సర్పంచ్ భర్త వేగిరెడ్డి రవిని, హనుమాన్ రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి ప్రసాద్‌ను టీడీపీ గన్నవరం ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు శనివారం పరామర్శించారు. బాపులపాడు మండలంలో పర్యటించిన ఆయన పలువురిని పరామర్శించారు. పెరికీడు మాజీ సర్పంచ్ ప్రసన్న భర్త ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురవడంతో ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ వేగిరెడ్డి పాపారావు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

హనుమాన్‌జంక్షన్ : ప్రభుత్వం, ఇతరుల మీద ఆధారపడకుండా స్వశక్తితో ఎదగడానికి యువత కృషి చేయాలని టీడీపీ గన్నవరం నియోజకవర్గం సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. టీడీపీ జంక్షన్ పట్టణ కమిటీ కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరరావు స్థానికంగా ఏర్పాటు చేసిన ఈవెంట్ ఆర్గనైజింగ్ కార్యాలయాన్ని శనివారం యార్లగడ్డ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు మండలంలోని పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు మెస్ చార్జీలు అందజేత

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 17: దాతలు అందించిన సహకారాన్ని మరవకుండ విద్యలో రాణించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మానవత రాష్ట్ర అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని మానవత కార్యాలయంలో గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో చదువుతున్న జె.ధనలక్ష్మి, ఎస్.ప్రసన్నలక్ష్మిలకు మారుబోయిన మెస్ చార్జీల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

అడ్వాన్స్‌డ్ ట్రామా లైఫ్ సపోర్టుతో ప్రాణాలకు రక్షణ

సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వరరావు

గన్నవరం, ఫిబ్రవరి 17 : అడ్వాన్స్‌డ్ ట్రామా లైఫ్ సపోర్టుతో ప్రాణాలు రక్షించవచ్చునని సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు, కళాశాల డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో 12వ తేదీ నుంచి ప్రారంభమైన అంతర్జాతీయ ట్రామా లైఫ్ సపోర్టు కోర్స్ శిక్షణ కొనసాగుతుంది. శనివారం డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు రోగి యొక్క పరిస్థితిని వేగంగా, ఖచ్చితంగా అంచనా వేయడంలో శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రోగి పరిస్థితిని స్థిరీకరించటం, పునర్జీవింప జేయటం ముఖ్యమన్నారు. ఆ సందర్భంలో సంరక్షణ కోసం తగిన ఏర్పాట్లు చేయడమే ముఖ్యమైన అంశమని వివరించారు. వైద్యులు ఈ అంశాలపై విశేషంగా దృష్టి నిలిపి రోగుల ప్రాణాలు కాపాడాలని చెప్పారు. కోర్సు డైరెక్టర్ డాక్టర్ డి.చంద్రమౌళి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ సివిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ భీమేశ్వర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.అనిల్‌కుమార్, డాక్టర్ వి.కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.



ట్రామా లైఫ్ సపోర్టు శిక్షణకు వచ్చిన వారితో సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వరరావు

పబ్లిక్ ఆస్తులు కట్టబెట్టడంపై నిలదీత

ఉయ్యూరు, ఫిబ్రవరి 17 : ప్రజాధనం ఖర్చుచేసి నిర్మించిన భవనాలు, ఇతర ఆస్తులు ఏదో ఒక సామాజిక వర్గానికి ఎలాకట్టబెడతారని ఉయ్యూరు నగర పంచాయతీ అధికార పార్టీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించిన షాదీఖానా, వల్లభాపురం వెంచర్‌లో వేసిన సీసీ రోడ్లకు సంబంధించిన అంశాలను నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో వైస్ చైర్మన్ సోలె సురేశ్, కౌన్సిలర్లు ప్రశ్నించారు. షాదీ ఖానా నగర పంచాయతీ అధీనంలోనే ఉంటుందని, కాపుల రామాలయం వద్ద ఉన్న కల్యాణ మండపం అంశం కోర్టులో స్టేలో ఉందని కమిషనర్ వెంకటేశ్వరరావు జవాబిచ్చారు. కాపుల కల్యాణ మండపం విరాళాలతో నిర్మించారని ఈ విషయంపై ఎందుకు ప్రశ్నిస్తున్నారని టీడీపీ కౌన్సిలర్లు సుధారాణి తదితరులు ప్రశ్నించారు. దీంతో సమావేశం ముగిసిందని చైర్మన్ ప్రకటించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కంకిపాడు, ఫిబ్రవరి 17 : ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేంత వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఏపీ జేఏసీ కంకిపాడు యూనిట్ అధ్యక్షుడు ఉండి పురుషోత్తమరాజు అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ ఐక్య కార్యచరణ పిలుపు మేరకు కంకిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. కృష్ణారావు, సురేష్, రామకృష్ణ, మండవ శ్రీనివాసు, ఎ. వెంకటేశ్వరరావు, మాధవరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కంకిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద దీక్ష

ఉయ్యూరు : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న వివిధ ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని, 11వ పీఆర్సీ ప్రకటించాలని కోరుతూ ఏపీ జేఏసీ ఉయ్యూరు తాలూక యూనిట్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం జేఏసీ నాయకులు ధర్నా చేసి నిరసన తెలిపారు. యూనిట్ అధ్యక్షుడు బి వెంకటేశ్వరరావు, జేఏసీ మహిళా కార్యదర్శి శ్రీదేవి యూనిట్ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీకృష్ణ, పోతురాజు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబిరెడ్డి, కార్యదర్శి హసన్ అహ్మద్, విశ్వమోహన్, సత్యనారాయణ, టీఎన్‌ఎం కోటేశ్వరరావు, ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయూ నాయకులు శ్రీనివాసరావు, మురళీకృష్ణ, కిషోర్, శ్రీనివాసరావు, దావీదు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కరించటంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందని జేఏసీ గన్నవరం తాలూకా యూనిట్ నాయకుడు ఎం.రవికుమార్ అన్నారు. ఏపీ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ సెక్రటరీ వి.వంశీమోహన్ కృష్ణ, టీవీ నాంచారయ్య, సురేందర్, మరీదు వర ప్రసాద్, సూర్యకళ, కర్రా వర ప్రసాద్ పాల్గొన్నారు.



ఉయ్యూరులో..



గన్నవరంలో..

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	149, 158, 169
చికెన్ విత్ స్కిన్	288
చికెన్ స్కిన్‌లెస్	298

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.42

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించండి

అవనిగడ్డ, ఫిబ్రవరి 17 : ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం అవనిగడ్డ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ఏపీ ఎన్‌జీవో దివి యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో దివి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సురేష్, బి.పద్మ, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు బి.కనకరావు, ఆర్టీసీ యూనియన్ నేత బాలాజీ, కుమార్, పెన్షనర్ల సంఘ నేతలు అబ్దుల్ అజీజ్, వెంకట స్వామి, కృష్ణుడు, అవుట్ సోర్సింగ్ సంఘ నేత రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేని పక్షంలో సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.

జర్నలిస్టులకు స్థలాలు త్వరగా గుర్తించాలి

మచిలీపట్నం, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు అవసరమైన భూమిని త్వరగా గుర్తించాలని కలెక్టర్ రాజాబాబు శనివారం ఆర్డీవోలను ఆదేశించారు. కలెక్టర్ చాంబరులో జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో 258 మంది జర్నలిస్టులు ఇళ్లస్థలాల కోసం దరఖాస్తు చేయగా తహసీల్దార్లు పరిశీలన చేసి అర్హుల జాబితాలను రూపొందించారన్నారు. జర్న లిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ఆయా మండలాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలన్నారు. ప్రభుత్వ భూమి లేకుంటే ప్రైవేటు పట్టాభూమిని కొనుగోలుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. జగనన్న లే అవుట్లలో స్థలాలు అందుబాటులో ఉంటే వాటిని తీసుకునేందుకు జర్నలిస్టుల అంగీకారం తీసుకోవాలన్నారు. తమ భాగస్వాముల పేరున జగనన్న లే అవుట్లలో ప్లాట్లు తీసుకున్న కొంత మంది అనర్హులయ్యారన్నారు. అలాంటి వారికి మినహాయింపు ఇవ్వాలని జర్నలిస్టులు కోరగా, ప్రభుత్వ నిబంధనల మేరకు స్థలాలు కేటాయించడం జరుగు తుందన్నారు. డీపీఆర్వో ఎం వెంకటేశ్వరప్రసాద్, డీఆర్వో కె.చంద్రశేఖరరావు. బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు ఎం.వాణి, పద్మావతి, డి.రాజు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

పామర్రు మండలంలో మద్యం బెల్టుషాపులు

● ప్రభుత్వ దుకాణాల నుంచే సరఫరా



జుఝవరంలోని మద్యం బెల్టుషాపు

పామర్రు : ప్రభుత్వం నడుపుతున్న మద్యం దుకాణాలు వైసీపీ నేతలకు, నేతలకు అనుచరులకు ఆదాయ వనరుగా మారాయి. అధికార పార్టీ అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా మండలంలో విచ్చలవిడిగా మద్య బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచే ప్రతి నిత్యం బెల్టుషాపులకు మద్యం సరఫరా అవుతోంది. గ్రామాల్లోనేకాక పామర్రు పట్టణంలో సైతం 24 గంటలూ బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్నారు. కొండిపర్రు, బల్లిపర్రు హైవే, కురుమద్దాలి, ఎలకుర్రు, పెదమద్దాలి, అడ్డాడ, తదితర గ్రామాలతో పాటు పామర్రులోని వివిధ ప్రాంతాల్లో ప్రాంతా ల్లో మద్యం ఏరులై పారుతోంది. మద్యం షాపుల్లో పని చేసే ఉద్యోగులు కొందరు బాటిల్‌పై అదనంగా రూ.10 వసూలు చేస్తూ బెల్టుషాపుదారులకు మద్యం సరఫరా చేస్తుండగా, బెల్టుషాపుల్లో బాటిల్‌పై మరో రూ.20 పైగా వసూలు చేస్తున్నట్లు మద్యపాన ప్రియులు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు ముం దస్తుగా స్పందించి మద్యం బెల్టుషాపులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.



మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్‌లో మాట్లాడుతున్న దేవినేని చంద్రశేఖర్ (చందు)



దండిగానపూడి ప్రజలతో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము



మల్లేశ్వరంలో బాబు ష్యూరిటీ కార్యక్రమంలో కాగిత



మల్లిశ్రీవాడలో టీడీపీలో చేరిన వారితో కుమార్ రాజా

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

చల్లపల్లి, ఫిబ్రవరి 17 : చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని చంద్రశేఖర్(చందు) పేర్కొన్నారు. మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎస్ కార్యక్రమం స్థానిక కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ, తొలి ఓటు వేయబోతున్న యువత తమకు ఉజ్వల భవిష్యత్తు అందించే నాయకుడిని గుర్తించి ఎన్నుకోవాలన్నారు. యువత భవిష్యత్తు కోసం నారా లోకేష్ అరాచక ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు టీడీపీ కట్టుబడి ఉందన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తుకు యువత తొలి ఓటే కీలకమన్నారు. మొదటి సారి ఓటువేసే యువత తమ బాధ్యతను గుర్తుంచుకుని ఓటు వేయాలని కోరారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగుయువత రాష్ట్ర నాయకులు రావి రత్నగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు మద్దూరి కాంతారావు, చల్లపల్లి ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ప్రసంగిం చగా, టీడీపీ నేతలు పైడిపాముల స్వప్న, షేక్ నబీషోరి, మేడికొండ విజయ్ పాల్గొన్నారు.



దివ్యాంగులతో నీలిమ



హంసలదీవిలో బాబు ష్యూరిటీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న బండే శ్రీనివాసరావు

మచిలీపట్నం టౌన్ : చంద్రబాబు పాలనతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ అన్నారు. బందరు మండలం మాలకాయలంక, భవానీపురం తదితర ప్రాంతాల్లో శనివారం కొల్లు నీలిమ బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగం గా ఇంటింటికీ పర్యటించి సూపర్ సిక్స్ కరపత్రాలన వివరించారు. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ది వ్యాంగులు పెదశింగు జ్యోతి, బేబీలకు వీల్‌చైర్లు అందజేశారు. లంకే హరి కృష్ణ, లంకే నారాయణ ప్రసాద్, బొడ్డు శ్రీనివాస్, తిరుమాని నారాయణ, కొక్కిలిగడ్డ రమేష్, చిల్లా సీతారామయ్య, వడుగు నాగరాజు, వల్లభు వెంకటేశ్వరరావు, నాగపోతరావు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బాబు ష్యూరిటీ భవిష్యతుకు గ్యారంటీ కార్యక్రమం శనివారం మల్లేశ్వరంలో జరిగింది. పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని, బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. యిల్లారి లీలాకృష్ణ, అంగర రంగనాథ్, చెన్ను శ్రీనివాసరావు, బొర్రా కాశీ, జొన్నలగడ్డ కొండ, గంగుమోలు శివారెడ్డి, ఆకునూరి రత్నకుమార్, భూపతి రమేష్, నజీర్, సుబ్రమణ్యం, అక్బర్, రేవు శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాగా, రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఐక్యంగా పనిచేసి వైసీపీని తరిమికొట్టాలని కాగిత కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. సాతులూరులో జనసేన, టీడీపీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైసీపీకి చెందిన ఉప్పర సంఘం నాయకులు నక్కా వెం కటేశ్వరరావు, వేల్పూరి రాము, బండికోట నాగ మల్లేశ్వరరావు, ఊటుకూరి వెంకటేశ్వరరావు, నెక్కంటి సత్యనారాయణ తదితరులు టీడీపీలో చేరారు. **కోడూరు :** హంసలదీవిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. మాజీ సర్పంచ్ ఇజ్జినేని శివాజీ, ఏసుబాబు, సీతయ్య, నరేష్, బోయిన సీతయ్య, సోమశేఖరరావు, మల్లిఖార్జునరావు, శివాజీ, పాండురంగారావు, బొడ్డు వెంకన్న, మల్లాది ప్రసాద్, నాగరాజు, మహ్మద్ ఇమ్రాన్, బండే వెంకటేశ్వరరావు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

గుడివాడ అభివృద్ధే ధ్యేయం : వెనిగండ్ల

నందివాడ : గుడివాడ అభివృద్ధే ధ్యేయమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము అన్నారు. దండిగానపూడి, అనమనపూడి గ్రామాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలిసి రాము ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను నిరంతరం చేస్తానన్నారు. గుడివాడ జనసే పార్టీ ఇన్‌చార్జ్ బూర్గగడ్డ శ్రీకాంత్, సీనియర్ టీడీపీ నాయకులు గోర్జి సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కొడాలి రామరాజు, చాట్రగడ్డ రవి, కాకరాల సురేష్, ముళ్లపూడి రమేష్ చౌదరి, సింగరాల రాధాకృష్ణ, అందుగుల ఏసుపాదం, అరికెపూడి రామశాస్త్రి, వేణు పాల్గొన్నారు.

పల్లెలను అభివృద్ధి చేస్తా : కుమార్‌రాజా

మల్లిశ్రీవాడ (పమిడిముక్కల) : పల్లెలను అభివృద్ధి చేసేందుకు టీడీపీ కట్టుబడి ఉందని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. మల్లిశ్రీవాడ, గోపువానిపాలెం, గురజాడలో శనివారం పల్లెబాట నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. మల్లిశ్రీవాడలో నూతన ఓటర్లతో మై ఓట్ టు సీబీఎన్ నిర్వహించారు.మల్లిశ్రీవాడలో పీఏసీఎస్ మాజీ చైర్‌పర్సన్ మాగంటి సత్యనారాయణతో పాటు వార్డు సభ్యులు నారాయ ణమ్మ, కొలుసు శ్రీకాంత్, ఈడే నాంచారయ్య తదితరులు టీడీపీలో చేరారు. సర్పంచ్ ఫ్రాన్సిస్,రాజేంద్ర ప్రసాద్ ఆహ్వానించారు.

వాడివేడిగా కౌన్సిల్ సమావేశం

● టేబుల్ అజెండాలో 46 అంశాలు

● టీడీపీ కార్పొరేటర్ల డిసెంట్



మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 17 : మచిలీపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శనివారం వాడిగావేడిగా జరిగింది. మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉదయం అజెండాలో 10 అంశాలను ప్రవేశ పెట్టగా తాగునీటి అంశాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు నిర్వహణపై ఏడాదికి రూ.ఆరున్నర లక్షలు ఖర్చు పెట్టడంపై టీడీపీ కార్పొరేటర్లు చిత్తజల్లు నాగరాము, మరకాని సమతాకీర్తి ధ్వజమెత్తారు. ప్లాంట్ లోపాలకు సంబంధించి కాంట్రాక్టర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. మధ్యాహ్నం ఒక అంశం మాత్రమే ప్రవేశపెడతామని అధికారులు చెప్పినప్పటికీ టేబుల్ అజెండాలో 46 అంశాలు ప్రవేశపెట్టడంతో టీడీపీ కార్పొరేటర్లు మరకాని సమతాకీర్తి, దేవరపల్లి అనిత, అన్నం ఆనంద్, దింటకుర్తి సుధాకర్ అభ్యంతరం తెలిపి మేయర్ వెంకటేశ్వరమ్మకు డిసెంట్ తెలిపారు. తొమ్మిదో డివిజన్ నరసింహనగర్ కాలనీలోని రెండు వీధులకు పేర్లు పెట్టాలని కార్పొరేటర్ రాసంశెట్టి శ్రీవాణి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. తాగునీటి పైపుల లీకేజీలపై కార్పొరేటర్‌లు మరకాని సమతాకీర్తి, దింటకుర్తి సుధాకర్, పినిశెట్టి నాగఛాయాదేవి ధ్వజమెత్తారు. కమిషనర్ బాపిరాజు, ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాశయంతో ముందుకు సాగాలి

● ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి

నేడు గవర్నర్ రాక

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవం ముగింపు వేడుకలు ఆదివారం జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ బి.కరుణకుమార్ శనివారం తెలిపారు. విశిష్ట అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరవుతారన్నారు.





గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవం రెండోరోజు ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి, శ్రీకృష్ణ పారిజాతం నృత్యరూపకం

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 17 : ఉన్నతాశయం, ముందస్తు ప్రణాళికతో విద్యార్థులు ముందుకు సాగాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి అన్నారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రజతోత్సవంలో రెండోరోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. జేఎన్‌టీయూ (కాకినాడ) వైస్‌చాన్సలర్ డాక్టర్ జి.వి.ఆర్ ప్రసాద్‌రాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ అతిథులుగా హాజరయ్యారు. శేషాద్రిరావు రజతోత్సవ ఎండోమెంట్ ప్రసంగాన్ని రాష్ట్ర పూర్వ ఐటీ సలహాదారు డాక్టర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి చేశారు. సుసంపన్న, శక్తివంత, నైతిక భారతదేశ నిర్మాణం అంశంపై కీలకోపన్యాసం చేశారు. భారతదేశ జ్ఞానసంపదతో విదేశాలు ఎంతో అభివృద్ధి చెందు తున్నా యన్నారు. దేశం అగ్రగామిగా నిలవాలంటే సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉం డాలన్నారు. జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ ఉపకులపతి ప్రసాద్ రాజు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జీవితంలో ముఖ్య ఘట్టమన్నారు. పూర్వ విద్యార్థులకు అవార్డులను అందజేశారు. పూర్వ విద్యార్థులు అధ్యాపకులను ఘనంగా సత్కరించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

రెండు రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పద్మశ్రీ అవార్డు గ్రహీత గెడ్డం పద్మజారెడ్డి బృందం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పారిజాతం నృత్యరూపకంను ప్రదర్శించారు.వయోలిన్ విద్వాంసురాలు, పద్మశ్రీ అవార్డు గ్రహీత అవసరాల కన్యాకుమారి, బృందం స్వర సమ్మేళనం పేరిట త్యాగరాజు, అన్నమయ్య కీర్తనలు ఆలపించి ఆహూతులను మంత్ర ముగ్ధులను చేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ, కో-కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, గవర్నింగ్ బాడీ సభ్యులు వల్లూరుపల్లి వెంకట కిరణ్, మునునూరు శ్రీరామ్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ .పి.రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.పి.కోదండరామయ్య, డాక్టర్.ఎం.ఆర్.సి.హెచ్ శాస్త్రి, డాక్టర్.జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సింధు స్నానాలకు విస్తృత ఏర్పాట్లు

కోడూరు, ఫిబ్రవరి 17 : ఈనెల 24న మాఘశుద్ధ పౌర్ణమి సింధు స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు హంసలదీవి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23వ తేదీ రాత్రి వేణుగోపాలస్వామి కళ్యాణం, 24వ తేదీ సింధూ స్నానాలు, 25వ తేదీన స్వామివారి ర థోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు చేస్తున్నట్లు, బీచ్ వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు, భక్తులు దుస్తులు మార్చేకునేందుకు ప్రత్యేక వసతి చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు 200 మంది సిబ్బందితో వన్ వే విధానం అమలు పర్చి ప్రత్యేక పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కృష్ణా సంగమ క్షేత్రంలోకి అనుమతి లేదు

కృష్ణా పవిత్ర సాగర సంగమం వద్దకు భక్తులకు అనుమతి నిరాకరిస్తున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. సంగమ ప్రదేశంలో లోతు ఉండటంతో భక్తుల భద్రత దృష్ట్యా అనుమతులు నిరాకరిస్తున్నట్లు తెలిపారు. ఈ తహసీల్దార్ టి.శ్రీనివాసరావు, ఎంపీడీవో ఆర్.శ్రీనివాసరావు, అవనిగడ్డ సీఐ త్రినాథ్, వేణుగోపాలస్వామి స్వామి ఆలయ ధర్మాధికారి కుప్పా సుబ్రహ్మణ్య అవధాని, పంచాయతీ కార్యదర్శి యలవర్తి సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలి

మోపిదేవి : రావివారిపాలెం వద్ద 11/1 బ్రాంచి కాలువపై కూలిన వంతెన కూలిన నేపథ్యంలో రైతులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని టీడీపీ, జనసేన నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం ఇరు పార్టీల నాయకులు, ఎంపీడీవో కె.శ్రీనివాసరావు కూలిన వంతెనను పరిశీలించారు. వంతెన ఆవశ్యకతను ఇరుపార్టీల నాయకులు, రైతులు ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. వేలాది ఎకరాల్లోని వ్యవసాయ ఉత్పత్తులు ఈ వంతెన ద్వారానే రవాణా చేయటం జరుగుతుందన్నారు. వీలైనంత త్వరగా వంతెన నిర్మాణం జరిగేలా చూడాలని కోరుతూ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు నడకుదుటి జనార్దనరావు, రావి రత్నగిరి, జి.శివరామకృష్ణ, కొమ్ము పవన్ కుమార్, చందన రంగారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్ నాయకులు కామిశెట్టి శ్రీనివాసరావు ఉన్నారు. .

ధాన్యం డబ్బు వెంటనే చెల్లించాలి

కోడూరు : కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే నగదు చెల్లించాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. టీడీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసి 40 రోజులు కావొస్తున్నా ఇంత వరకు రైతులకు నగదు చెల్లించలేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇంత వరకు విడుదల చేయలేదన్నారు. పంట వేయకుండా బీడు వారిన భూముల రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు.



సైన్స్ ఎక్స్‌పోను ప్రారంభించి మాట్లాడుతున్న సీఐ ఇంద్ర శ్రీనివాసరావు

రవీంద్ర భారతిలో సైన్స్ ఎక్స్‌పో

గుడివాడ : సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం చేస్తాయని ఒన్‌టౌన్ సీఐ కె.ఇంద్ర శ్రీనివాసరావు అన్నారు. రవీంద్ర భారతి స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పోను శనివారం ప్రారంభించారు. ఒన్‌టౌన్ ఎస్సై గౌతమ్‌కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి నారాయణరెడ్డి, ఆర్కా ఆసుపత్రి డాక్టర్ అజయ్, పాఠశాల ప్రతినిధులు శివారెడ్డి, కేశవరాజు, ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కూచిపూడి : మొవ్వ మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను అధికారులు శనివారం పరిశీలించారు. అయ్యంకి, కారకంపాడు, కూచిపూడి, పెదపూడి తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగే విధం గా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పామర్రు సీఐ శుభాకర్, ఎస్సై శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మినుముల్లో సస్యరక్షణ చర్యలివే

కూచిపూడి : కూచిపూడిలో మినుము పంటను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి, సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. మినుముకు సీతాఫలం, తామర పురుగులు, తలమాడు తెగులు ఆశించాయన్నారు. వీటి నివారణకు వేప నూనె ఎకరాకు 500 మిల్లీలీటర్లు, నోవాక్రాఫ్ 200 మిల్లీలీటర్లు పిచికారీ చేయాలన్నారు. ఆకుమచ్చ, కాండం గజ్జి తెగులు నివారణకు కాంటాఫ్ మందును పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం కో-ఆర్డినేటర్ కె.జ్యోతిరమణి, ఏడీఏలు శ్రీనివాసరావు, శ్యామల, ఏవోలు కె.శివప్రసాద్, పద్మజ, వీఏఏ సోమేశ్వర్ పాల్గొన్నారు.

చల్లపల్లి రాజా హైస్కూల్ వార్షికోత్సవం



చల్లపల్లి : శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ హైస్కూల్ 92వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంఈవోలు జి.ఎన్.బి.గోపాల్, పి.వెంకటేశ్వరరావు, అరజా వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం ఎస్.సుదర్శన ప్రసాద్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి.ఆర్.వి.ఎల్.వరప్రసాద్, పురిటిగడ్డ కళాశాల హెచ్‌ఎం కె.బి.శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ప్రతిభావంతులు కావాలని ఆకాంక్షించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అతిథులు అందజేశారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

మోపిదేవి : ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి గాయపడిన బండికోళ్లలంక గ్రామానికి చెందిన బండికోళ్ల సుబ్బారావుకు శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు రూ.6 వేల ఆర్థిక సాయమందించారు. శనివారం ఉదయం బండికోళ్లలంక వెళ్లి బాధితుడిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం అందజేశారు. గ్రామసర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావు తదితరులు ఉన్నారు.

కోడిపందేల రాయుళ్ల అరెస్టు

నందివాడ : వెంకట రాఘవాపురంలో కోడిపందేలు వేస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు నందివాడ ఎస్సై చంటిబాబు తెలిపారు. వారి వద్ద రెండు కోళ్లు, రూ.10,121 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

200 మందికి అన్నదానం

అవనిగడ్డ రూరల్ : అవనిగడ్డ పెట్రోల్ బంకు పక్కన గరికపాటి రామ్, వివేక్, మిత్ర బృందం ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ పేరు మీద 200కి మంది అన్నదానం చేశారు. . జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా, జనసైనికులు పాల్గొన్నారు.